



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జొన్నవాడ పెన్నానదిలో అమ్మవారి విగ్రహం



**బుచ్చి మే 25 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని పెన్నానదిలో అమ్మవారి అమ్మవారి రాతి విగ్రహం బయటపడింది. విషయం తెలుసుకొని ఆలయ సేవా కమీటి అద్యక్షులు తిరుమూరు అశోక్‌రెడ్డి, తిరువాయిపాటి నందకుమార్ తదితరులు విగ్రహాన్ని పరిశీలించారు. విషయం తెలుసుకొని పలువురు విగ్రహాన్ని చూసి వస్తున్నారు. ఆసలు పెన్నానదిలో అంత పెద్ద రాతి విగ్రహం ఏలా వచ్చింది అని పలువురు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు.

## సోమశిల నీటిమట్టం




**అనంతసాగరం,మే25 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 44.197 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 50, ఎన్‌ఎఫ్‌సికి 300 , పెన్నా డెల్టాకు 3130 , కండలేరు వరద కాలువకు50 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.113 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీమల్లికార్జున స్వామి కామాక్షాతాయి రథోత్సవం



**బుచ్చి మే 25 ప్రభాతవార్త** ఆదిదంపతులైన శ్రీమల్లికార్జునస్వామి, పార్వతీదేవి,కామాక్షితాయి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది.వేలాది మంది భక్తజనసందోహం స్వామివారిని అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. పుణ్యాహవచనం, విఘ్నేశ్వరపూజ, వాస్తుహోమం, బలిహరణం, తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామి వారిని అమ్మవార్లకు రథాదరులు చేశారు.ఉదయం రాహుకాలం పోయిన తరువాత రథోత్సవం ప్రారంభమై షుమారు 12 గంట వరకు సాగింది.రథాన్ని లాగేందుకు భక్తులు పోటిపడ్డారు.మిరియాలు ఉప్పు చల్లారు, టెంకాయలు కొట్టారు.రథం కింద గుమ్మడి కాయాలు ఉంచి మొక్కులు తీర్చుకున్నారు.భక్తుల సౌకర్యార్థం రథం ముందు ట్యాంకర్లతో నీళ్ళు చల్లించారు.



ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత దొడ్డ వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమార్తె బేతిరెడ్డి సుప్రజమ్మ, బేతిరెడ్డి త్రినాద్‌రెడ్డి ,జక్కా కోదండరామిరెడ్డి- జక్కా వెంకట్రామిరెడ్డి వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి , సేవా కమీటి చైర్మన్ తిరువూరు అశోక్‌రెడ్డి, కనపర్తి నాగేంద్ర,తిరువాయిపాటి నందకుమార్, ముంగర సుధాకర్, శ్రీశైల శశిశేఖర్‌శర్మ, పాలూరు చాముండేశ్వరీ, కొల్లపూడి శారద, పెన్నతూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మీ, ఇమ్మడిశెట్టి సౌజన్యలక్ష్మీ పాల్గొన్నారు.

## జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకుంటాం

- నెల్లూరు పదో డివిజన్లో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశమైన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని క్రమక్రమంగా నెరవేరుస్తున్నాం
- కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటాం
- మంత్రి కుమార్తె షరణికి ఘనంగా స్వాగతం పలికిన పదో డివిజన్ టీడీపీ శ్రేణులు



**నెల్లూరు, మే 25, ప్రభాతవార్త-వైద్యం** జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకోవడం తమ బాధ్యత అని, ఇందు కోసం కార్యకర్తల సంక్షేమంతో పాటు నెల్లూరు నగర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్ర డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారని మంత్రి కుమార్తె షరణి తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని పదో డివిజన్లో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమల నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి నారాయణ కుమార్తె షరణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకి టీడీపీ శ్రేణులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తలతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడిన ఆమె వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో మంత్రి నారాయణ కోసం జెండా పట్టి ఎవరైతే నిరంతరం కష్టపడ్డారో వారి రుణం తీర్చుకునేందుకు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటన్నింటిని పరిష్కరించేందుకు అంచెలంచలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల కృషి ఫలితమే మంత్రి నారాయణకి 10వ డివిజన్‌లో అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేలా చేసిందన్నారు. అలాంటి కార్యకర్తల రుణం తీర్చుకునేందుకు నారాయణ కుటుంబం ఎప్పుడు ముందుంటుందన్నారు. ఇందుకు విశేషంగా కృషి చేస్తున్న తిరుమల నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ సమస్య వచ్చిన తమను కార్యకర్తలు సంప్రదించవచ్చని ఆమె బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమల నాయుడుతో పాటు డివిజన్ అధ్యక్షులు వెంకటరావు, బూత్ కన్వీనర్ గురు ప్రసాద్, మల్లిఖార్జున, శ్రీనివాస్ యాదవ్, హరిబాబు, రమేషన, రవి, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దేశంలోనే దిబెస్ట్ స్కూల్‌గా వీఆర్‌సీ పాఠశాలను మారుస్తున్నాం

### - రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి వెల్లడి

**నెల్లూరు, మే25, ప్రభాతవార్త-వైద్యం** దేశంలోనే ది బెస్ట్ మోడల్ స్కూల్‌గా వీఆర్‌సీ పాఠశాలను తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానంలో చేపడుతున్న స్కూల్ ఆధునీకరణ పనులను పొంగూరు షరణీ పరిశీలించారు. పనుల్లో మరింత వేగం పెంచాలని ఎన్సీసీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా షరిణీ మీడియాతో మాట్లాడారు. మా నాన్న నిరుపేద కుటుంబం నుంచి వచ్చారని, ఆ పేదల కష్టాలు ఆయనకు భాగా తెలుసన్నారు. ఎన్నికల సమయంలో పేద పిల్లల పరిస్థితి చూసి మాట ఇచ్చారని, ఆ మాట ప్రకారమే పనులు శరవేగంగా చేస్తున్నారన్నారు. 1975లో పురుడుపోసుకున్న వీఆర్ హైస్కూల్‌ని వైఎస్సార్‌సీపీ మూసేసిందని, తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు మూత పడ్డ వీఆర్ హైస్కూల్‌ని ఓపెన్ చేసేందుకు ఎంచుకొన్నారని, ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో మంత్రి నారాయణ ముందుకు వెళ్తున్నారన్నారు. స్కూల్ ఆధునీకరణ పర్యవేక్షణ బాధ్యతలు తనకు అప్పగించారన్నారు. జూన్ 12న స్కూల్ ప్రారంభమవుతుందని, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించబోతున్నామన్నారు. దేశంలోనే బెస్ట్ స్కూల్‌గా తీర్చిదిద్దాలన్నదే మా నాన్న సంకల్పం అని ఆమె వెల్లడించారు. ఎన్సీసీ సిబ్బంది పనులను వేగంగా చేస్తున్నారని, సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ-4 కింద కొంత మంది విద్యార్థులను దత్తత తీసుకుంటున్నానని ఆమె తెలిపారు. రోబోటిక్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, నూతన టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నారని, వీఆర్సీ హైస్కూల్‌ను రోల్ మోడల్‌గా నిలబెట్టి మాట నిలబెట్టుకుంటామన్నారు.



## వైద్య రంగంలో కిమ్స్ మరిన్ని విజయాలు సాధించాలి





**నెల్లూరు, మే25, ప్రభాతవార్త-వైద్యం** వైద్య రంగంలో ఉత్తమ వసతులతో కూడిన వైద్య సేవలు అందించడం కిమ్స్ హాస్పిటల్‌కే సాధ్యమైందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 25 ఏళ్ల కాలంలో అనేక మైలు రాళ్లు అదిగమించి ఈ స్థాయికి చేరుకున్నారని చెప్పారు. నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ లో వైభవంగా నిర్వహించిన కిమ్స్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయగా, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్‌రావు, బొల్లినేని కృష్ణయ్య, శీనయ్య, భాస్కర్‌రావు, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి మాట్లాడారు. కిమ్స్ హాస్పిటల్ స్థాపించిన బొల్లినేని కుటుంబానికి నెల్లూరు కావడం గర్వంగా ఉందన్నారు. నెల్లూరు వ్యక్తి ఈ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. కిమ్స్ తన సేవలను ఐదు రాష్ట్రాలకు విస్తరించిందని, ఇది గొప్ప విషయమన్నారు. ప్రజలకు తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారనాన్నరు. కిమ్స్ గురించి చెప్పేటప్పుడు డాక్టర్ శ్రీనివాసరావు గురించి మాట్లాడుకోవాలన్నారు. ఆయన కిమ్స్‌కు మాత్రమే కాదని, నెల్లూరు ప్రజల వ్యక్తి అని కొనియాడారు. కిమ్స్ హాస్పిటల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని, దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఐదు రాష్ట్రాల్లో వైద్య సేవలు అందిస్తూ లక్షలాది మంది ప్రాణాలకు కాపాడుతున్న కిమ్స్ హాస్పిటల్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కిమ్స్ హాస్పిటల్ విజయంలో కీలక పాత్ర పోషించిన హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అన్నదమ్ముల ఐక్యమత్యంతో ఇంత స్థాయికి చేరిందని వెల్లడించారు. ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా భావించడం వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగారన్నారు. ఎన్నో గుండెలకు ప్రాణం పోసిన వ్యక్తి శ్రీనివాసరాజు అని, అలాంటి వ్యక్తులు ఎంతో మంది కిమ్స్‌లో ఉన్నారని, వారందరి కృషితో హాస్పిటల్ ఈ స్థాయికి ఎదిగిందన్నారు.

## నియోజకవర్గ నేతలతో సమీక్ష





**నెల్లూరు, మే25, ప్రభాతవార్త** కడప మహానాడు విజయవంతంపై సర్వేపల్లి నియోజకవర్గ నేతలతో సమీక్ష నిర్వహించిన పరిశీలకులు, ఏపీ టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ. వేదాయపాలెం క్యాంపు కార్యాలయంలో బాలాజీకి ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. మండలాల వారీగా నాయకులతో సమీక్ష జరిపి, మహానాడు విజయవంతంపై కీలక సూచనలు చేసిన సోమిరెడ్డి, బాలాజీ.

## అట్టహాసంగా అమ్మకు పాదాభివందనం కార్యక్రమం

### భారీ సంఖ్యలో పాల్గొన్న మాతృమూర్తులు





**నెల్లూరు,మే25 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్దానిక పప్పులవీధిలోని మహాలక్ష్మీ అమ్మవారి దేవస్దానంలో ఆర్యవైశ్య ప్రముఖులు, మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ఆయన మిత్ర మండలి ఆధ్వర్యంలో అమ్మకు పాదాభివందనం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడకల్లో ముఖ్యఅతిధులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్సీ సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, మంత్రి పొంగూరు నారాయన కుమార్తె పొంగూరు షరిణిలు పాల్గొని మాట్లాడారు. అమ్మ అనే పదంలో ఆప్యాయత, అనురాగం, ఆదర్శం, కమ్మదనం ఉంటుందన్నారు. తల్లి ప్రేమ గురించి వివరించేందుకు బాషా, పదాలు సరిపోవని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత తీయనైన పదం అమ్మేనని ఎన్ని జన్మలెత్తినా తల్లి రుణాన్ని ఎవ్వరూ తీర్చుకోలేరన్నారు. ఇంతటి మహత్తరమైన తల్లికి పాధాబివందనం కార్యక్రమంలో తాము పాల్గొని మాట్లాడటం తమకు దకిన్న అదృష్టమని, పిల్లలు వారి వారి తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వారి మాట విని మంచి నడవడికతో ఉన్నత శికరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమ నిర్వాహకులు ముక్కాల ద్వారకానాధ్‌మాట్లాడుతు దైవం అన్నీ వేళ్లల మనతో ఉండరు గనుక తల్లిని సృష్టించటం జరిగిందని, పిల్లలు వారి తల్లి రూపంలోనే దైవాన్ని ఆరాదించుకోవాలన్నారు. అమ్మ అనే మాటకు ,తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వాలన్నారు. నేటి యాత్రిక యుగంలో వయస్సు మల్లిన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో చేర్పించే పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిని నివారించేందుకు చిన్న తనం నుండే విద్యార్థులకు తల్లిదండ్రుల ఆవశ్యకతను తెలిపేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. నవ మాసాలు మెసి , కని , పెంచి విద్యాబుద్దులు నేర్పించిన తల్లిని కంటికి రెప్పలా చూసుకోవాలని, ఇటువంటి కార్యక్రామన్ని నిర్వహించటం గర్వకారణమన్నారు. అనంతరం సుమారు 3000మందికి పైగా మాతృమూర్తులకు పాదాబివందనం కార్యక్రమాన్ని నిర్వహించి భారీగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కోట సూర్యనారాయణ, పేర్లసీతారామారావు, శ్రీరాం సురేష్,బైసాని జ్యోతి ప్రసాద్, ముక్కాల మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్



**నెల్లూరు క్రైమ్ మే 25, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం పరిధిలోని రుస్తుం క్వారీలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో ఆయన నాల్గవ ముద్దాయిగా ఉన్నారు. దీంతో పాటు మరి కొన్ని కేసులు ఆయనపై నమోదయి ఉన్నాయి. తనపై నమోదైన కేసుల్లో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ కోసం ఆయన జిల్లా స్థాయి నుండి సుప్రీంకోర్టు వరకు పిటిషన్లు దాఖలు చేశారు. అయితే సుప్రీంకోర్టు కూడా ఆయనకు ముందస్తుబేలు మంజూరు చేయకపోవడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గత కొంతకాలంగా నెల్లూరు పోలీసులతో కూడిన ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం కాకాణి ని కేరళ రాష్ట్రంలో నెల్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఆయన్ను సోమవారం నెల్లూరు కోర్టులో హాజరు పరిచే అవకాశం ఉందని తెలుస్తోంది. కేరళలో ఏపీ పోలీసులు అరెస్ట్ చేసి నట్టు సమాచారం. అక్రమ మైనింగ్ కేసులో ఏ4గా ఉన్న కాకాణి. ఈ సందర్భంగా వైసిపి జిల్లా కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకుంటున్న సర్వేపల్లి నియోజకవర్గం నేతలు కార్యకర్తలు.

## 10వ తరగతిలో రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం సాధించిన మేఘన




**ఆత్మకూరు, మే25, ప్రభాతవార:** ఆత్మకూరు విద్యా చరిత్రలోనే ప్రభం జనం సృష్టించి 598మార్కులతో జిల్లా లో మొదటిస్థానం, రాష్ట్రంలో త ృతీయస్థానం కైవశం చేసుకున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన చైతన్య స్కూల్ విద్యార్థిని మేఘన. ఆత్మకూరు పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో హైస్కూల్లో చదువుతున్న మేఘన ఇటీవల వచ్చిన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు వస్తాయని ఆశించగా వచ్చిన ఫలితాల్లో 591మార్కులు రావడంతో ఆ బాలిక తమ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో రీవాల్యుయేషన్ చేయిం చగా ఫలితం ఒక్కసారిగా మారిపోయి 598మార్కులతో జిల్లాలో మొదటిస్థానం , రాష్ట్రంలో తృతీయస్థానం ఈ విద్యార్థి నిల వడం విశేషం. ఆత్మకూరు విద్యాచరిత్రలోనే 598మార్కులు రావడం ఇదే ప్రథమం కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. విద్యార్థిని అత్యధిక మార్కులు సాధించడంతో ఆదివారం పట్టణంలోని చైతన్య పాఠశాలలో పాఠశాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కొండారెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మేఘనను అభినందిస్తూ వారి తల్లిదండ్రులకు , విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొకెతో సత్కరించారు. వీరితోపాటు 590కిపైగా మార్కులు సాధించిన ఆరుమంది విద్యార్థులను కూడా అభినందించి సత్కరించారు. ఈసందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని 598మార్కులతో జిల్లా ప్రథమస్థానం గా నిలవడం తమకెంతో గర్వకారణమన్నారు. తమ పాఠశాల అధ్యాపకుల సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సా హం తో తాము ఈ మార్కులు సాదించానని మేఘన తెలిపారు. ఈకార్యక్రమంలో రీజనల్ ఇన్‌చార్జ్ జి.శైలేష్, కోఆర్డినేటర్ షేక్ బాషా, ఆత్మకూరు చైతన్యపాఠశాల ప్రనిన్స్‌పాల్ గంగాధర్‌రావ్, పాఠశాలకు చెందిన వెంకటరమణ, కళ్యాణి, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు పదోన్నతి



**ఉదయగిరి, మే25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శ్రీనివాసరావు పదోన్నతి పొందారు. ఆయన బాపట్ల జిల్లా రీజినల్ మేనేజర్‌గా బదిలీ అయ్యారు. దీంతో ఉదయగిరి డిపో ఆర్టీసీ కార్యాలయ సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన మేనేజర్‌కి పదోన్నతి లభించిందని కొనియాడారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉలవపాడు, మే25, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జీవీఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు ప్రభాకర్ శర్మని ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయుడు పంచుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వయం పాకులు గోపికృష్ణ, వాగిచర్ల రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**వింజమూరు, మే25, ప్రభాతవార్త :** ఎన్నో సంవత్సరాలుగాఎక్కడో తమ తమ పనులు చేసుకుంటూ ఒకే చోట ఇప్పుడు కలవడం ఆనందదాయకంగా ఉందని పూర్వ విద్యార్థుల మనోభావాలను వ్యక్తం చేశారు. ఆదివారం వింజమూరు మండలంగుండెమడగల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందదాయకంగా జరిగింది. 2000-2001 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు ప్రస్తుతం దేశ విదేశాలలో ఉద్యోగాలు ఉపాధి కల్పించుకుని తమ తమ జీవనాన్ని సాగిస్తున్నారు. వారందరూ ఒక అభిప్రాయానికి వచ్చారు. పూర్వ విద్యార్థులందరూ ఒక చోట కలవాలని, పరస్పరం అభిప్రాయాలను ఆలోచనలను సంతోషాలను పంచుకోవాలని అభిప్రాయంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఒక చోట చేరారు. ఎంతో సంతోషంగా సాగిన ఈ కార్యక్రమంలో పలువురు తమ తమ అనుబంధాన్ని అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ ఏ విధంగా ఉన్నత పాఠశాల విద్య సాగిందో తెలియజేసుకున్నారు. ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని విద్యార్థులుగా ఆ రోజు పడిన కష్టాలను సమస్యలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు పంచుకున్నారు. పాఠశాల విద్య సమయంలో వారు పొందిన అనుభూతిని అనుభవాలను తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో ఉన్న బంధాన్ని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం అంతా ఆనందంగా గడిచింది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## కండలేరులో 41,809 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే25ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయం నాటికి జలాశయంలో 41,809 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1990 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2070 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# మొక్కులు తీర్చే ముళ్ళకంప

-తిమ్మానాయుడుపేటలో అంగరంగ వైభవంగా కంపతిరనాళ





**మర్రిపాడు, మే25, ప్రభాతవార్త:** దారిలో నడిచే పాదచారులు కనిపించే కంపను వేరి వేస్తున్న నేటి తరుణంలో ఆ గ్రామం లో ఆ ముళ్ళకంప మొక్కులు తీర్చే దైవంగా కన్పిస్తుంది. మండలంలోని తిమ్మానాయుడుపేటలోని ప్రజలకు , సమీప ప్రాంత ప్రజలకు ఈ ముళ్ళకంప దైవానుసమానంగా పూజిస్తున్నారు. తి మ్మానాయుడుపేట గ్రామంలోని మహా లక్ష్మ మ్మ అమ్మవారి ప్రాంగణంలో ఈ కంప తిరునాళ అత్యంత వైభవంగా ఆది వారం జరిగింది. గత రెండు రోజులుగా ఈతిరునాళకు సంబం ధించిన కార్యక్ర మాలు వైభవంగా జరిగాయి. మహా లక్ష్మమ్మ అమ్మవారి వద్ద తమ మనసులో కోరికలను కోరుకొని ముళ్ళకంపమీదుగా వెళ్ళిన వారికి అనతికాలంలోనే తమ కోర్కెలు నెరవేరుతాయని అసంచలమైన విశ్వాసం ఉంది. ఈనేపథ్యంలో తిమ్మానాయు డుపేటకు సుదూర ప్రాంతాల నుండి మహాలక్ష్మమ్మ అమ్మవారి భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలుండి ఈ ముళ్ళకంప ఉత్స వంలో మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆదివారం సుమారు 100మంది భక్తులు ఈమొక్కులు తీర్చుకున్నారు. భక్తిశ్రద్ధతో ఉన్న భక్తులు ఉదయం అటవీప్రాంతానికి వెళ్ళి జానాకంప ను తీసుకువచ్చి ఆలయానికి చేరుస్తారు. సాయంత్రం సమయంలో భక్తులు స్నానాలు ఆచరించి ఈ ముళ్ళకంపపై నుండి కిందకు దొర్లుతారు. ఈ ముళ్ళకంప తిరునాళను తిలకించడానికి వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. 2018తర్వాత 7సంవత్సరాల అనంతరం ఈ ముళ్ళకంప తిరునాళ జరగడంతో భక్తులు అధికసంఖ్యలతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## వీర సైనికుల వీరోచిత పోరుకు మద్దతుగా వేదాయపాలెంలో తిరంగయాత్ర




నెల్లూరు, మే25, ప్రభాతవార్త-వైద్యం కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల తీవ్రవాదులు జరిపిన దాడికి ప్రతి స్పందనంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా కొనసాడుతోంది. ఈ ఆపరేషన్‌లో తీవ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంలో భారత సైనికులు ప్రదర్శించిన వీరోచిత పోరాటానికి మద్దతుగా దేశ వ్యాప్తంగా త్రివర్ణ పతాకాలతో ర్యాలీలు నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరంలోని వేదాయపాలెం సెంటర్ నుండి అయ్యప్ప గుడి సెంటర్ వరకు ఆదివారం భారీగా తిరంగా యాత్ర చేపట్టారు. వందేమాతరం, భారత్ మాతాకి జై, వీర సైనికులకు జై, అమర సైనికులకు జోహార్లు, పాకిస్థాన్ డౌన్ డౌన్ వంటి నినాదాలతో నగర వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్ మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ఒక ట్రయల్ మాత్రమే. పాకిస్థాన్‌కు ఇది ఒక హెచ్చరిక. తీవ్ర వాదుల అప్రతిహత చర్యలు ఆగకపోతే మరిన్ని సింధూర్ ఆపరేషన్లు జరగక తప్పదు అన్నారు. ఈ పోరాటంలో అమరులైన వీర సైనికులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వేదాయపాలెం బీజేపీ మండల అధ్యక్షుడు లింగాల రామకృష్ణ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్సీ పెంచలయ్య, రూరల్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మండల ఈశ్వరయ్య, కార్పొరేటర్లు భీమినేని మురహరి, మూడిద పురుషొత్తం, బద్దెపూడి గిరి, టీడీపీ డివిజన్ అధ్యక్షులు మలేపాటి వెంకటేశ్వర్లు, మల్లిబోయిన వెంకటేశ్వర్లు, గుద్దేటి చెంచయ్య, ఉప్పు భాస్కర్, బీజేపీ నాయకులు పి.మల్లిఖార్జున, గుంజి కృష్ణ, టీడీపీ మైనార్టీ నాయకులు జావెద్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## శుభ సాయంత్రం



ఫోటోలు : నంద మాల్యాద్రి

## కావలి వైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటా..!

### వైశ్యుల జోలికి ఎవరైనా వస్తే కర్రపట్టుకుని నిలబడతా :ఎమ్మెల్యే



కావలి, మే25 ప్రభాతవార్త కావలి వైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఈ వైశ్యుల జోలికి ఎవరైనా వస్తే కర్రపట్టుకుని నిలబడి వైశ్యులను కాపాడుతానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కావలి పట్టణ ఎఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి వైసిపికి గుడ్‌బై చెప్పి టిడిపిలో చేరిన ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, ఆర్యవైశ్యనేత అమరా వేదగిరి సుబ్బరాయుడుకు ఎమ్మెల్యే దగుమాటి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో కావలి వైశ్యులు తనకు పెద్దపీట వేసి మంచి మెజారిటీ ఇచ్చారన్నారు. 33వ వార్డు టిడిపి ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ నేరెళ్ల జ్వాలా సుబ్రహ్మణ్యం, ఆయన కుమారుడు శేఖర్‌లు అసెంబ్లీ ఎన్నికలలో కష్టపడి 550 పైచిలుకు ఓట్ల మెజారిటి తనకు ఇచ్చారన్నారు. ఈ వార్డు ప్రజలను, జ్వాలా కుటుంబాన్ని మర్చిపోయేది లేదన్నారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నాటినుంచి నేరెళ్ల జ్వాలా సుబ్రహ్మణ్యం పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఆ నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ వార్డులో సిమెంటురోడ్డుకు శంకుస్థాపన చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దగుమాటి గుర్తు చేశారు. మిత్రుడు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తనకెంతో అభిమాని అన్నారు. ఈ రోజు పార్టీలో చేరడం ఎంతైనా అభినందనీయమన్నారు. గత వైసిపి పాలకుల అరాచకాల వల్ల మున్సిపల్ ఎన్నికలు జరగలేదన్నారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరిగేలా పాటుపడుతున్నానన్నారు. కావలిని కనకపట్నం చేస్తానన్నారు. రామాయపట్నం పోర్టు, బిపిసియల్ తదితర కంపెనీలు, ఎయిర్‌పోర్టు, ఫిషింగ్ హార్బర్‌ల వల్ల ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఆయనకు కావలి నియోజకవర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా వార్డుకే పరిమితం కాకుండా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా పాటుపడతానన్నారు. అందరం కలిసికట్టుగా కావలి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదామని ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. కావలికి రెండు రంగాలవారు గుర్తింపు తెచ్చారన్నారు. లక్షలాదిమందికి విద్యను అందించిన విశ్వోదయ జవహర్‌భారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, వస్త్రరంగానికి కావలి పెద్దపీట కావడంతో అటు విద్యాపరంగా, ఇటు వస్త్రరంగానికి గుర్తింపు వచ్చిందన్నారు. వస్త్రరంగం వల్ల ఎంతో మందికి ఉపాధి కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ తటవర్తి వాసు, కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి నేత భవనాసి సురేష్, తటవర్తి రమేష్, సీనియర్ టిడిపి నేత, మాజీ కౌన్సిలర్ జ్వాల సుబ్రహ్మణ్యం, బిజెపి నేత, జియస్‌టి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, మోడ్రన్‌స్టోర్స్ నరసింహారావు, టంగుటూరి శివప్రసాద్, టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. అనంతరం అభిమానులు ఎమ్మెల్యే దగుమాటిని, జ్వాల సుబ్రహ్మణ్యంను, వేదగిరి సుబ్బరాయుడు గుప్తాలను గజమాలతో సత్కరించారు.

## పదవ తరగతిలో టౌన్‌ఫస్ట్ విద్యార్థి తోట ప్రణీత్‌కు సత్కారం




**కావలి, మే25 ప్రభాతవార్త :** కావలి కాపు, బలిజ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో బలిజ కాపురస్తురాలు, ఒంటరి మహిళ తోట ఝాన్సి కుమారుడు తోట ప్రణీత్ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో టౌన్‌ఫస్ట్‌లో నిలిచాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కావలి లేక్‌వ్యూ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కాపు,బలిజ సంక్షేమ సంఘం అద్యక్షుడు తోట వెంకటేషయ్య అద్యక్షతన తోట ప్రణీత్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా హాజరైన సూరిశెట్టి గోపీ కిషన్ ప్రణీత్‌ను అభినందించారు. 25వేల రూపాయలు నగదును అందచేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడారు. తనను సత్కరించిన సంఘ సభ్యులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఐఎయస్ చదవాలని కోరిక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు,బలిజ సంక్షేమసంఘం బాధ్యులు నున్నా సచ్చితానందం, నాగిశెట్టి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, అళహరి వెంకయ్య, పసుపులేటి శ్రీనివాసులు, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, గరికల మాలకొండయ్య, మామిడాల మధు, యాదాల హరిబాబు, బచ్చు ప్రసాదరావు, విద్యార్థి తల్లి ఝాన్సి, బలిజ కుటుంబీకులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరపురం లో అంకమ్మ తిరునాళ్ల



**బిట్రగుంట మే 25 ప్రభాతవార్త:** బోగోలు మండలం ఉమామహేశ్వరపురం గ్రామంలో ఆదివారం అంకమ్మ తల్లి తిరునాళ్లవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు అంకమ్మతల్లిని దర్శించుకున్న యస్ వి పాళెం మాజీ సర్పంచ్,రాష్ట్ర ఉపాధిహామీ కౌన్సిల్ మెంబరు కట్టిపల్లి భవాని సింహాద్రి రావు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ జాతర మహోత్సవం



**ముత్తుకూరు, మే 25, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలం కప్పలదొరువులో వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ జాతర మహో త్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భ ంగా అమ్మవారిని సర్వేపల్లి టీడీపీ సమన్వ యకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఆయనను స్వాగ తం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థ ప్రసాదాలను అందజేసారు. శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు నిమ్మ కిషోర్, గోని సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పద్దతులతో వైద్య సేవలు



**వింజమూరు, మే25, ప్రభాతవార్త :** సమాజంలో నేడు జీవనశైలి మార్పులు జన్యుపరమైన కారణాల వల్ల అనేక విధాలుగా అనారోగ్య సమస్యలతో రోగులు అత్యధిక మంది బాధపడుతున్నారని నెల్లూరులోని అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ వివేకానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని మాసిలామని వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఆర్థో సమస్యలు ఆరోగ్య పరిష్కారంపై వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరముకు ముఖ్య అతిథిగా వివేకానందరెడ్డి హాజయ్యారు. ఈ సందర్భంగా రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతిక పరమైన వైద్య విధానాలను అపోలో వైద్యశాల అందిస్తుందన్నారు. వైద్య లోకంలో రోబోటిక్ శాస్త్ర చికిత్సతో మోకాలి కీళ్లలో ఏర్పడే వివిధ రకాల సమస్యలు వాటికి కారణాలు ఎలా నిర్ధారించాలో ఆధునిక పద్దతులతో నూతన సాంకేతికతతో కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స చేయబడుతుందన్నారు. రోబోటిక్ ద్వారా ఇలాంటి అధునాతన వైద్యాన్ని ప్రజలు అందుకొని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. మెట్ట ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నందున ప్రజలు అనేక నొప్పులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎక్కువగా నొప్పుల మాత్రలను తీసుకోవడం వల్ల కిడ్నీలపై ప్రభావం చూపుతోందని అందుచేత కిడ్నీ సమస్యలు ఎక్కువవుతున్నాయన్నారు. అంతే కాకుండా మోకాళ్ల నొప్పులు మోకాళ్ల అరుగుదల కారణంగా నడవడానికి కూర్చోవడానికి మెట్లు ఎక్కడానికి కూడా అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యకు పరిష్కారం మోకాళ్ళ మార్పిడి చేయాల్సి వస్తుందన్నారు. తదితర వ్యాధులు ఇలాంటి వ్యాధులకు ప్రస్తుతం రోబోటిక్ శస్త్ర చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఈ శస్త్ర చికిత్స ద్వారా మోకాటి చిప్పలు మార్చడం కానీ కీళ్ల మార్చడం కానీ సులభంగా అతి తక్కువ ఖర్చుతో చేయవచ్చన్నారు. ఈ ప్రాంతప్రజలు ఎక్కువగా పేదరికంలో ఉంటారని అపోలో అనగానే ఎక్కువ ఖర్చవుతుంది అనే అపోహలో ఉన్నారు. దానిని తొలగించేందుకు అతి తక్కువ ఖర్చులో సాంకేతికపరమైన విధానంలో శస్త్ర చికిత్సలు చేయించి ఆరోగ్యవంతంగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. రోబోటిక్ శస్త్ర చికిత్స జరిగిన వారికి జీవన ప్రమాణం కొంత మేర మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ఇప్పటి వరకు వంద మందికి పైగా మోకాటి చిప్పల మార్పిడి జరిగిందన్నారు. కాబట్టి తక్కువ ఖర్చుతో జరిగే ఇలాంటి చికిత్సలను సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ కే.మాశిలామని మాట్లాడుతూ ఈ ప్రాంత వాసుల ఆరోగ్య సంక్షేమం కోసం పిలిచిన వెంటనే ఈ ప్రాంతానికి ప్రతి నెల నాలుగవ ఆదివారం వస్తున్నారని పేద ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. అంతే కాకుండా ప్రస్తుతం కరోనా వస్తుందని అపోహలు ప్రజల్లో ఉన్నాయని అది తీవ్రతరం కాదని సాధారణంగా వచ్చే జలుబు దగ్గు లాగా ఉంటాయని ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, స్నేహ ప్రీతిక నిర్మల, అపోలో వీఆర్వో సతీష్, వైద్యశాల సిబ్బంది, రోగులు ఉన్నారు.

## వైద్యశాల దశ వార్షికోత్సవ వేడుకలు



**వింజమూరు, మే25, ప్రభాతవార్త :** వింజమూరులోని మాశిలామని వైద్యశాల ప్రారంబించి నేటికి 9 వసంతాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి ప్రవేశిస్తుందని వైద్యాధికారి కే.మాశిలామని తెలిపారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కేక్‌ను కట్ చేసి కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపోలో వైద్యశాల సీనియర్ ఆర్థోపెడిక్ కన్స ల్టెంట్ సీహెచ్ వివేకానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 వసంతాలు పూర్తి చేసుకుందని, పదో వసంతంలోకి ప్రవేశించిందన్నారు. అప్పటి నుండి ఎంతో మంది పేదలకు వైద్య సేవలు అందించానని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లల వైద్య సేవలు వేసక్టమీ ఆపరేషన్లు మొదలైనవి ఎన్నో చేశానని అందరూ సుఖవంతంగా ఉన్నారన్నారు. వింజమూరు పరిసర ప్రాంతాల ప్రజలకు మాత్రమే కాకుండా దూర ప్రాంతాలైన చిత్తూరు, కడప, హైదరాబాద్ నెల్లూరు ఇతర రాష్ట్రాలనుండి కూడా ఇక్కడికి వచ్చి చిన్న పిల్లలకు వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు వారి స్థితిగతులు అనుసరించి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, స్నేహ ప్రీతిక, నిర్మల, వైద్యశాల సిబ్బంది, రోగులు తదితరులు ఉన్నారు.

## మతసామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై సమైక్యత యాత్రలు



**తోటపల్లిగూడూరు, మే25, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం సీపీఎం శాఖ కార్యదర్శి బండి శౌరి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. సమైక్యత యాత్రలలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ పహల్గాం 2025 ఏప్రిల్ 22వ తేదీన 26 మంది పర్యాటకులపై ఉగ్రవాదులు అత్యంత దారుణంగా పాసవికంగా కాల్పులు జరిపి ప్రాణాలు బలిగొన్నారని, ఈ ఉగ్ర దాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత సమైక్యత స్ఫూర్తి అభినందనీయమని ఈ చర్య దేశ ప్రజలందరికి ఒక్క తాటిపై నిలిపిందని, వివిధ రాష్ట్రాలకు చెందిన 26 మంది(ఒక్కరు నేపాల్ దేశస్తులు) మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి, నెల్లూరు జిల్లాకు చెందిన కావలి నివాసి మధుసూదన్‌రావు ఉగ్రదాడిలో అమరులయ్యారని వారి కుటుంబానికి సీపీఎం పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేసిందని అంతే కాకుండా కులం, మతం, జాతి బేధం లేకుండా సమాజంలోని అన్ని తరగతులు ప్రజలు ఈ ఘాతుకం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారని, ఉగ్రవాద కాల్పుల నుండి బయటపడిన వారిని కాపాడింది. ముస్లిం సోదరులేనని బాధితులు బహిరంగంగా ప్రకటించారని, మతోన్మాద ముష్కరులు దాడులు చేశారని, ప్రజల ఐక్యతను దెబ్బతీసే విధంగా సమస్యను పక్కదారి పట్టించే ఇటువంటి చర్యల విషయంలో ప్రజలు ఉదాసీనంగా వ్యవహరించకూడదని వారు అన్నారు. సీపీఎం పార్టీ టీపీ గూడూరు మండల కార్యదర్శి ఈపురు లక్ష్మయ్య సీఐటీయు మండల కార్యదర్శి మారుబోయిన రాజులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రాథమికంగా లౌకిక పార్టీ, దేశ సమైక్యతను మత సామరస్యాన్ని రాష్ట్రాల హక్కులను కాపాడటం కోసం ప్రతిపక్షాలతో కలిసి పోరాడిన చరిత్ర ఆ పార్టీకి ఉందని, కానీ నేడు అది నిర్వహిస్తున్న పాత్ర దానికి భిన్నంగా ఉందని, ఎన్డీఏలో భాగస్వామిగా బీజేపీ మతోన్మాదానికి వంత పాడుతుందని బీజేపీని కౌగిలించుకోవడం భవిష్యత్తులో దాని ఉనికికే ప్రమాదమన్నది వర్తమాన రాజకీయ చరిత్ర, మోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కి తలొగ్గినా, వైఎస్సార్‌సీపీ పార్టీ మాట్లాడటం లేదని, తెలుగుదేశం వైఎస్సార్‌సీపీ, జనసేన పార్టీలలోని లౌకిక, ప్రజాతంత్ర ఆలోచనలు కలిగిన మిత్రులు మతోన్మాదానికి వ్యతిరేకంగా, మతసామరస్యం, దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఇనమాల కొండయ్య, మోచర్ల రాధయ్య, కాల్తి రెడ్డి రమణయ్య, కందిపాటి రమణమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, బొచ్చు వెంకట సుబ్బయ్య, జానకియ్య, ప్రజలు, సీపీఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

## యోగాపై ప్రాథమిక దశ నుంచి దృష్టి సారించాలి



**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి యోగాపై దృష్టి సారిస్తే అది వారికి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో ఆదివారం సమ్మర్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారిపోయిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి యోగా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రంగారెడ్డి, గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి విద్యార్థులకు యోగా ఏ విధంగా చేపట్టాలో వివరించారు.

## ఇంటర్, టెన్త్‌లలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు జెవివి నేతలు



**కావలి, మే25 ప్రభాతవార్త :** ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందచేయడం జరుగుతుందని జనవిజ్ఞానవేదిక (జెవివి) గౌరవాధ్యక్షులు, వివిధ సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. ఆదివారం కావలి రవి నర్సింగ్‌హోమ్‌లో జెవివి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర బెజవాడ పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి ఫలితాల్లో కావలి పట్టణంలోని ఏ హాస్టల్లోనైతే అత్యధిక మార్కులతో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. అలాగే కావలి పట్టణస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఇంటర్ సెకండ్‌ఇయర్ ఫైనల్‌ఇయర్‌లో ఫలితాల్లో బైపిసి, ఎంపిసి, సీఈసీ (ఆర్ట్స్) సబ్జెక్టులలో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన విద్యార్థులకు కూడా కావలి పట్టణ జెవివిశాఖ తరఫున నగదు ప్రోత్సాహక బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. రాబోయే నీట్, ఎంసెట్, పోటీపరీక్షలలో అత్యధిక మార్కులతో ర్యాంకులను సాధించిన విజేతలను కూడా జెవివి సత్కరిస్తుందన్నారు. ఈ సమావేశంలో జెవివి కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పి.జానకిరామ్, పట్టణ ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, శ్రీకర్ల వెంకయ్య, కె.హరినారపరెడ్డి, సంయుక్త కార్యదర్శి గాదిరెడ్డి మురళికృష్ణ, ఎంవియన్ ప్రసాదరావు, కె.జాన్, తదితరులు పాల్గొన్నారు.

## అహిల్య బాయి హోల్కర్ జయంతి ఉత్సవాలు



**బిట్రగుంట మే 25 ప్రభాతవార్త :** బోగోలు మండలం పాత బిట్రగుంట శ్రీ శిరిడీ శేషసాయి మందిరం లో ఆదివారం పుణ్యశ్లోకదేవి అహిల్య బాయి హోల్కర్ 300 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయురాలి త్యాగ నిరతిని కొనియా డారు. అహిల్య బాయి గతంలో బాబరు, ఔరాంగాజేబు వంటి వారు మన దేశ సంపదను కొల్లగొట్టాడంతో పాటు విధ్వంసం చేసిన దేవాలయాలను పునరుద్దరణ చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారాని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు విజయ శ్రీ, కావలి బీజేపీ పట్టణ అధ్యక్షులు కె. బ్రహ్మానందం, బిజెపి సీనియర్ నాయకులు నూకసాని శ్రీనివాసులు బోగోలు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ కొండయ్య,సుధాకర్,సురేష్,వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు,సామాజిక సేవా కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉగ్రవాదులను ఏరివేయడంలో వైఫల్యం చెందిన కేంద్ర ప్రభుత్వం సిపిఎం నేత పసుపులేటి




**కావలి, మే25 ప్రభాతవార్త :** ఉగ్రవాదులను తుదముట్టించడంలో కేంద్రప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఎం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య విమర్శించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కావలిలో వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ వీధిలో సిపిఎం సమైక్యతా యాత్రలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పసుపులేటి మాట్లాడారు. పహల్గామ్‌లో ఏప్రిల్ 26వ తేదీన పర్యాట కులపై టెర్రరిస్టులు కాల్పులు జరిపి 26 మందిని బలిగొన్నారన్నారు. వారిలో కావలికి చెందిన సోమిశెట్టి మధుసూధన్‌రావు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. 26 మంది ప్రాణాలు బలితీసిన ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్రప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన తెలిపారు. ఉగ్రవాదుల దాడిని ఖండించడంలో ప్రజానీకం ఐక్యత, సమైక్యత స్ఫూర్తిదాయకమన్నారు. ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజన తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిని దేశప్రజలు సమైక్యంగా నిలబడి వారి చర్యలను తీవ్రంగా ఖండించారన్నారు. సిపిఎం సమైక్యతా యాత్రలు వైకుంఠపురం ప్రభుత్వస్కూలు జెండాచెట్టు, పెంకుల ఫ్యాక్టరీరోడ్డు, చెరువుకట్ట సంఘం ఏరియాలలో సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.రమణయ్య, సామేలు, నారాయణ, నాగమ్మ, సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ డిఆర్ గొప్ప మానవతామూర్తి కావలిలో పలువురు వైద్యులు



**కావలి, మే25 ప్రభాతవార్త :** విద్యాదాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి గొప్ప మానవతామూర్తి అని పలువురు వైద్యులు కొనియాడారు. కావలి డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం 60 మంది నిరుపేద వృద్ధులకు 60వేలు విలువచేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా అందచేశారు. డిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ కె.శ్రీనివాసులు, ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ భానుప్రకాష్, ఊపిరితిత్తుల నిపుణురాలు డాక్టర్ బావనలు ముఖ్యఅతిథులుగా పాల్గొని నగదు, నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యాదాత, మానవతామూర్తి డాక్టర్ దొడ్ల రాచంద్రారెడ్డి పేరుమీద పేద వృద్ధులను ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. డాక్టర్ డిఆర్ కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్‌కుమార్‌రెడ్డిలను వారు ప్రత్యేకంగా అభినందించారు. మంచి విద్యతోపాటు, సమాజానికి సేవచేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం పెంపొందింపచేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. డిఆర్ విశ్వోదయ సేవాసమితి సమాజానికి గొప్ప సేవ చేస్తుందన్నారు. వృద్ధులు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ తాను విశ్వోదయ, జవహర్‌భారతి పూర్వ విద్యార్థి కావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## పోతుకోండలో అంకాళపరమేశ్వరి దర్శనానికి భారులు తీరిన భక్తులు



**తూమయిరోడ్డు(రాపూరు),మే25ప్రభాతవార్త :** భక్తుల కోంగుబంగారంగా విరాజిల్లుతున్న వేంనాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళపరమేశ్వరీ దేవి దర్శనానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తదుపరి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు అమ్మవారికి పోంగళ్ళు పెట్టుకోని తలనీలాలు సమర్పించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ నిర్వహకులు ఆందజేశారు.

## గ్రీవెన్స్ డేకు ప్రతి శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి



**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి శాఖ అధికారులు తప్పనిసరిగా హాజరైతే ఈ కార్యక్రమానికి ఒక రూపు వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## నిరుపయోగంగా ఈ-టాయిలెట్స్




**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గతంలో లక్షలాది రూపాయలు వ్యయం చేసి ప్రభుత్వం ఈ-టాయిలెట్స్ ఏర్పాటు చేసింది. వీటికి సంబంధించి అప్పట్లో ఉపాధ్యాయులకు కూడా ఈ-టాయిలెట్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. అయితే మండలంలోని అధిక శాతం ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఈ-టాయిలెట్స్ నేడు నిరుపయోగంగా మారిపోయాయి. కనీసం వీటిని ఉపయోగించే నాధుడే కరువయ్యారు. పలు ప్రాంతాల్లో ఈ -టాయిలెట్స్‌లో పలు భాగాలు చోరీకి గురై ఇనుప సామాన్లు దర్శనమిస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇప్పటికైనా ఇటువంటి వాటి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**అనుమసముద్రంపేట,మే25,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని జడ్పీహెచ్‌ఎస్ లో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏఎస్‌పేట ఉన్నతపాఠశాలలో 1990-95 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యనందించిన విశ్రాంత ఉపాధ్యాయులు బుజ్జమ్మ, రత్నంలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఉదయగిరి, మే25, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని జి.ఐనవారిపల్లి శివారు ప్రాంతంలో నాలుగు రోజుల కిందట అడవి పందిని తప్పించబోయి కంప సముద్రానికి చెందిన దేవుళ్ల వెంకట సుబ్బయ్య (39) బైక్ మీద నుంచి కింద పడి గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు గాయం కావడంతో కుటుంబీకులు మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## చెత్త సంపద కేంద్రాల పరిస్థితి ప్రశ్నార్ధకం



**ఉదయగిరి, మే25, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని మొత్తం 8మండలాలలో చాలా చెత్త సంపద కేంద్రాలు ఉన్నాయి. కానీ వాటిలో కొన్ని మాత్రమే వాడుకలో ఉన్నాయి. చాలా వరకు నిరూపయోగంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ కొన్నిటిపై మాత్రమే ఉండటంతో మిగిలిన వాటి పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది. చెత్తను సేకరించే బండ్లు కూడా నిరూపయోగం కావడంతో పాడైపోయాయి. సంబంధిత అధికారులు అన్నిటి మీద దృష్టి పెట్టాలని అన్నింటిని వాడకంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ముగిసిన సీతారాముల బ్రహ్మోత్సవాలు



**సీతారామపురం మే 25 ప్రభాతవార్త :** సీతారాముల వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సీతారామపురం మండలంలోని ఒగూరు వాండ్ల పల్లి గ్రామంలో సీరాముల వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి .బ్రహ్మోత్సవాలలో చివరి రోజు అయిన ఆదివారం పొంగళ్ళు నైవేద్య ంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్ర మంలో బ్రహ్మో త్సవాలు ముగిశాయని బ్రహ్మో త్సవ కమీటి పేర్కుంది.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

## ఘనంగా దామా మల్లేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు

**- పార్టీ కార్యాలయంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు, మే25, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగాపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని దామా మల్లేశ్వరరావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, నరేంద్ర, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబి, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, మన్నం శైలజ అశ్విని, కంసాని మయూరి, రసూల్‌బి, పట్టణంలోని వార్డు అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

**తోటపల్లిగూడూరు, మే25, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలో పొద్దుటి నుంచి తీవ్రంగా ఎండ ఉండడంతో కొంత మంది ముసలి వాళ్లు పిల్లలు బయటకు రావాలంటేనే భయపడ్డ పరిస్థితి అయితే మండలం మొత్తం మీద సాయంత్రం నాలుగు గంటలకు ఒక్క సారి వాతావరణం మారిపోయి ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో అందరూ ఆనందం వ్యక్తం చేస్తూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. ఏదేమైనా పొద్దున ఎండ సాయంత్రం అయితే వర్షం కురవడంతో అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది వరి నాట్లు వాళ్లకి ఈ వర్షం చాలా ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బుగ్గేశ్వరాలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం



అకిలివలస(రాపూరు),మే25ప్రభాతవార్త మండలంలోని అకిలివలస అటవీ ప్రాంతంలో వున్న శ్రీ బుగ్గేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారంశివపార్వతుల కళ్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు. తృతీయ మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక హోమలు, మాహా పూర్ణాహుతి కార్యక్రమాలు వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పూజలు నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అకిలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాపూరు సోసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**కావలి, మే25 ప్రభాతవార్త** నలభై సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒకేచోట ఆత్మీయంగా కలిసిన వేళ. గత స్మృతులు నెమరు వేసేకుంటూ ఆనాటి ముచ్చట్లలో పూర్వ విద్యార్థుల సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. కావ లి పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సన్నివేశం జరిగింది. 1984లో ఎబియం పాఠశాలలో పదవ తరగతి చవివిన విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ నాడు విద్య బోధించిన గురువులైన తెలుగు టీచర్ టివి.శేషయ్య, ఇంగ్లీషు టీచర్ డి.సుగుణమ్మ, హిందీ టీచర్ ఎ.సత్యకుమారిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఆ నాటి టీచర్లు, విద్యార్థులు గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ టీచర్లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. నలభై సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివి ఏదో ఒక రంగంలో స్థిరపడ్డామని ఆ నాటి విద్యార్థులు మాట్లాడారు. ఆ నాటి గురువులు, తల్లిదండ్రుల కృషివల్లే ఈ స్థాయిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత ఉద్యోగాలు పొందిన ఖమ్మంజిల్లా అడిషనల్ ఎస్పీ విజయబాబు, విజయవాడ పోలీసు కమీష నరేట్‌లో పనిచేస్తున్న ఎసిపి బి.మోజెస్‌పాల్, వింజమూరు ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ వై.రామకృష్ణలను తోటి చదువుకున్న విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.శ్రీనివాసులు, భాస్కర్, విలియం బూత్, రవికుమార్, నిజాముద్దీన్, సుగ్రీవులు, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, కొండారెడ్డి, గురుపూడి సుబ్బరాయుడు, వై.శ్రీనివాసరావు, పోతుగంటి శ్రీధర్, రామ్మోహన్, రాములు, మాచర్ల, సుధాకర్, నారాయణ, సింగర్, ప్రభుదాస్, టి.ప్రకాశం, శివకుమార్, నారాయణరావు, రవికుమార్, తిరుమల, శైలజ, నారాయణమ్మ, మేరి, తదితర ఆ నాటి విద్యార్థులు ఆత్మీయంగా కలిసి ముచ్చటించుకున్నారు.

## దామిశెట్టి కుంటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**కావలి, మే25 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని వైసిపి పార్టీకి చెందిన దామిశెట్టి కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. వైసిపి స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరమ్ జనరల్ సెక్రటరి దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి శ్రీనివాసులు నాయుడు ఇటీవల మృతిచెందడంతో కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. దామిశెట్టి శ్రీనివాసులు నాయుడుతో ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి గుర్తుచేసుకున్నారు. కావలిలోని డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి విద్యారంగానికి దామిశెట్టి ఎన్నో సేవలు చేశారన్నారు. అలాగే రాజకీయంగా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే ఆయన వన్నెతెచ్చారన్నారు. రెడ్‌క్రాస్ పరంగా దామిశెట్టి చేసిన సేవలు నిరుపమానమన్నారు.

## గండవరం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం ఒకరు మృతి

**కొడవలూరు, మే 25, ప్రభాతవార్త** :గండవరం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఆగివున్న ట్రావెల్స్ బస్సును చీమకుర్తి నుంచి చెన్నై పోర్టుకు వెళ్తున్న కంటైనర్ లారీ వేగంగా ఢీకొనింది. విజయవాడ నుండి 40 మంది ప్రయాణికులతో నాగూర్ నాగపట్నం టూర్ వెళుతున్న ట్రావెల్స్ బస్సు ఢీకొనడంఈ ప్రమాదంలో బాబురావు అనే వ్యక్తి మృతి చెందాడు. బస్సులోని 10 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు చెందారు.కక్షగాత్రులను 108 ద్వారా నెల్లూరు ప్రభుత్వఆసుపత్రికి తరలిం చారు.ఈ సంఘటన తెలుసుకున్న నెల్లూరు రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు పరిశీలనచేశారు. సంబంధిత సీఐ సిఐ సురేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా భారీగా సాయం




**నెల్లూరు, మే25, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గంలో 26 మందికి రూ.26.05 లక్షలు మంజూరు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంజూరైన చెక్కులను బాధితులకు అందజేసిన సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఆర్థిక సాయం పొందిన అందరి తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలియజేసిన సోమిరెడ్డి.

## ఇకనైనా మారండి



**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా కేడీలుగా అనుమానితులుగా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని బుద్ధిగా మలుచుకోవాలని కోవూరు ఎఎస్సై శ్రీనివాసులు అన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఉన్న తాదికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.మాట్లాడుతూ ఇకనైనా ఇటువంటి కేసుల్లో నిందితులుగా నమోదైన వారు బుద్ధిగా తమ తీరు మార్చుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. రానున్న రోజుల్లో మంచి ప్రవర్తనతో ముందుకు సాగకపోతే ఇబ్బంది మీకే అని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## తెప్పోత్సవంకు ఏర్పాట్లు పరిశీలించిన సేవా కమీటి



**బుచ్చి మే 25 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్న వాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని సోమవారం రాత్రి జరగనున్న తెప్పోత్సవానికి సంబందించి పెన్నా నదిలో ఏర్పాటు చేస్తున్న కట్టలను సేవా కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి,తిరువాయి పాటి నందకుమార్, , కనపర్తి నాగేంద్ర, నక్కల శివ కృష్ణా, ముంగర సుధాకర్,సర్పంచ్ కందికట్టు పెంచలయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా తిరుమూరు అశోక్‌రెడ్డి మాట్లాడుతు తెప్పోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. భక్తులు శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయిని తెప్పోత్సవంలో చూసి తరించాలని ఆయన పిలుపు నిచ్చారు.

# దేవుడి సొమ్ము దొంగల పాలేనా..



**తోటపల్లిగూడూరు, మే25, ప్రభాతవార్త** హిందూ సాంప్రదాయం ప్రకారం దేవాలయాలకు గోవులను విరాళాలుగా అందిస్తూ ఉంటారు.అయితే ఈసాంప్రదాయం కొన్ని సంవత్సరాల నుంచి ఆనవాయితీగా వస్తోంది.దేవాలయాల్లో మొక్కుబడించు కొని గోవులను ఆయా దేవాలయాలకు భక్తులు ఇస్తూ ఉంటారు. భక్తులు ఇచ్చిన గోవులను దేవాదాయశాఖ అధికారులు గానీ దేవాలయాల పాలకమండలి సభ్యులు గాని, వాటి పర్యవేక్షణ లేక ఆ గోవులను రోడ్లపైనే వదిలేస్తున్నారు.వాటిని కొంత మంది దొంగలు దొంగిలించుకు వెళ్లి కసాయి వాళ్ల కు అమ్ముకుంటున్నారు అనే విమర్శ గొట్టిగా వినిపిస్తుంది. ఇటీవల తోటపల్లి గూ డూరు మండలంలోని కొన్ని దేవాలయా లకు భక్తులు గోవులను ఇవ్వడం జరిగింది. ఆ గోవులు రోడ్ల వెంబడి వీధిలో వెంబడి గ్రామాలలో తిరుగుతున్నాయి. కొంత మంది వాటిపై కన్ను వేసి తరలించే ప్రయత్నం కూడా చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల తోటపల్లిగూడూరు పంచాయతీ ఇసుకపాలెం పంచాయతీలలో దేవాలయాలకు విరాళాలుగా వచ్చిన గోవులను కొంత మంది దొంగతనంగా వ్యాన్‌లో ఎక్కించే ప్రయత్నం చేయగా గ్రామాలలో కొంత మంది యువకులు గ్రామ స్తులు అడ్డుకోవడంతో దొంగలు పారిపోయినట్లు సమాచారం అయితే దేవాలయాలకు దాతలు ఇచ్చిన గోవులను రక్షించుకోవ డంలో దేవాలయాల పాలకమండలి సభ్యులు అలాగే దేవాదాయశాఖ అధికారులు విఫలమైనట్లు ప్రజలు చర్చించుకుంటు న్నారు. కొంత మంది దాతలు దేవాల యాలకు భూములు ఇస్తూఉంటారు. కొంత మంది భక్తులు స్థోమతకు తగ్గట్లు ఏవేవో విరాళాలుగా అందిస్తూ ఉంటారు. దేవాలయాలకు ఇచ్చిన భూములైతే అధికారుల సమక్షంలో వేలంపాటలు పెట్టి కౌలుకు గ్రామస్తులకు ఇస్తూ ఉంటారు. వస్త్రాలు, బంగారరం, వెండి ఆభరణాలు మాత్రం భద్రపరుస్తూ ఉంటారు కానీ భారతీయ సంస్కృతి హిందూ సాంప్రదాయం ప్రకారం గోవు చాలా విలువైనది దేవాలయాలకు ఇచ్చిన గోవులను మాత్రం ఎవరి పర్యవేక్షణ లేకుండా రోడ్లపై వదిలేయడం చాలాబాధాకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల నెల్లూరు పట్టణం నడిబొడ్డులో ఇలాగే దేవాల యాలకు ఇచ్చిన గోవులను దొంగలు లారీలలో లోడ్ చేసి తీసుకెళ్లే క్రమంలో అది గమనించిన స్థానిక యువకులు వారిని అడ్డగించి పట్టు కుని పోలీసు స్టేషన్లో అప్పగించడం కూడా జరిగింది. ఇలా ఇప్పటికే దేవాలయాలకు ఇచ్చిన గోవులు ఎన్ని దొంగలు పాలు అయ్యాయో తెలియడం లేదని గోవులను ఇచ్చిన దాతలు వాపోతు న్నారు. ప్రతి దేవాలయంలో గోవులకు గోశాల తప్ప కుండా ఏర్పాటు చేసు కుని ఆ గోవులను అందులో పెట్టి పర్యవేక్షిస్తూ ఉండాలి. కొన్ని దేవాల యాలకు అయితే గోశాలలు పూర్తిగా లేకుండా ఉండడం బాధ కలిగిస్తుందని భక్తులు వాపోతున్నారు. హిందువు లుగా పుట్టినందుకు గోవులను పూజించడమే పరమావధిగా భావించే భక్తులు ఇలాంటి సన్నివేశాలు తెలిసి నప్పుడు చాలా బాధ కలుగుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు కానీ దేవాలయాలకు ఉండే పాలక మండలి సభ్యులు గానీ దాతలు ఇచ్చిన గోవులను కాపాడేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని భక్తులు వేడు కుంటున్నారు.

## పోలంరెడ్డి వెంకురెడ్డి ద్వితీయ వర్థంతి కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు



కోవూరు, మే 25, ప్రభాతవార్త : కోవూరునియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తండ్రి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి తాత పోలంరెడ్డి వెంకురెడ్డి ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొని నివాళులు అర్పించారు.వెంకురెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. పోలంరెడ్డి వెంకురెడ్డి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబానికి సంఘీభావం తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తో కొద్దిసేపు మాట్లాడారు.

## మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షుడిగా 'దేవరాల'



**మర్రిపాడు, మే25, ప్రభాతవార్త:** మర్రిపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా దేవరాల గంగాధర్ యాదవ్‌ను నియమించారు. మండలంలోని డిసిపల్లి గ్రామానికి చెందిన దేవరాల గంగాధర్ యాదవ్ రాజకీయ కుటుంబానికి చెందిన వాడు. తన తండ్రి దేవరాలయ యానాదయ్య రెండు పర్యాయాలు పంచాయతీ సర్పంచ్‌గా చేసి ఉన్నాడు. రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న గంగా ధర్ యాదవ్‌ను ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండల టిడిపి అధ్యక్ష కిరీటాన్ని అప్పగించారు. రాజకీయాల్లో వివాదరహితంగా సౌమ్యుడిగా ఉన్న గంగాధర్ యాదవ్ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రిని కలిసిన శ్రీధర్‌నాయుడు



**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పండుగ కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా నెల్లూరు టీడీపీ సీనియర్ నాయకులు కోటంరెడ్డితో పాటు కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత గూటూరు శ్రీధర్‌నాయుడు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రె డ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీధర్‌నా యుడు మహానాడులో జరుగుతున్న ఏర్పాట్ల పరిశీలనలో ఆయన పాలు పంచుకున్నారు.

# అధికారులే ఇసుకాసురులు...!



- అధికారులకు కాసుల పంటగా ఇసుక వ్యాపారం
- ట్రాక్టర్ యాజమానులతో కుమ్మక్కు
- పట్టుకున్న ట్రాక్టర్లను వదిలేస్తున్న వైనం
- నియంత్రించాల్సిన అధికారులే ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు
- ఇసుక రవాణాను ఆపేలేరంటున్న ఇసుకాసురులు



**ఉలవపాడు,మే25, ప్రభాతవార్త** మండలంలో ఇసుక వ్యాపారం రోజు రోజుకు జోరందుకుంటుం ది. ప్రస్తుతం మే నెల ఎండాకాలం కావడంతో మన్నేరులో నీరు పూర్తిగా తగ్గిపోవడంతో కంటికింపైన, చూడగానే ఆకట్టుకునే సన్నని ఇసుక లభిస్తుండటంతో మండుటెండలను సైతం ఇసుకాసురులు లెక్కచేయడం లేదు. వానపడితే వాగులోకి నీరొస్తుంది. ఇదే అదును ఇప్పుడే దండుకోవాలనే అనే ఆలోచనలతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. అక్రమ ఇసుకను తరలించడంతో మాకు మేమే సాటి అనే రీతిలో ట్రాక్టర్లు పరిమితికి మించిన వేగాలతో రోడ్డునెక్కుతున్నాయి. ఈ మధ్య కాలంలో ఇసుకను పర్మీషన్ తీసుకున్నాం, మమ్మల్ని అడిగే వారెవ్వరూ అనే రీతిలో పోలీసు స్టేషన్ ముందు నుండి పోతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అక్రమ ఇసుకను ఇంత భయం లేకుండా రవాణా చేస్తున్నా ట్రాక్టర్లకు పర్మిషన్ ఇస్తుందేవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఒకే అంటే మన్నేరంతా దోచుకున్నా ఉన్నతాధికారులకు పట్టదా అని జనం అడుగుతున్నారు. ఇక రెవెన్యూ అధికారులు మాత్రం తాము తక్కువేమి కాదన్నట్లుగా పట్టుకునేది మేమే , వచ్చేది మావారే అన్నట్లుగా ట్రాక్టర్ యజమానులతో కింది స్థాయి సిబ్బంది నడిపే మధ్య వర్తిత్వంతో యధేచ్ఛగా ఇసుక రవాణా చేసుకోవడానికి ఊతం ఇస్తున్నారని బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. రెవెన్యూకు చెందిన కింది స్థాయి సిబ్బంది ఒకరు ఏకంగా కొన్ని ట్రాక్టర్లను దత్తత తీసుకుని వారికి సమాచారం ఇస్తూ, వచ్చే పోయే కదలికలను తెలుపుతూ ఇసుక వ్యాపారం చేస్తున్నారని వదంతులు వస్తున్నాయని, ఈ మధ్య కాలంలో దత్తత తీసుకుని ఇసుక ట్రాక్టర్లను నడి పిస్తున్న ఆ క్రింది స్థాయి సిబ్బందిని రెడ్ హ్యాం డెడ్‌గా దొరకపడుతామని పలువురు హెచ్చరి స్తున్నారు. ఇసుక దందా నడిపించేదంతా ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకోవడానికి పోయ్యే ఆ సిబ్బందే అక్రమ ఇసుక ఆజ్యం పోస్తూ తద్వారా ఉన్నతాధికారులను ఇసుక మత్తులో దించు తున్నారని, దీనితో ఇసుక కాసులకు అదురు బెదురు లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటి వరకు మండలంలోని మన్నేరు రిచ్‌ల వద్ద ఎన్ని ట్రాక్టర్లు పట్టుకున్నారు, ఎన్ని ట్రాక్టర్లకు జరిమాన విదించారని ప్రజలు అడుగుతున్నారు.



## పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




**కోవూరు, మే 25 ప్రభాతవార్త** : జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేలా క్రియాశీలక సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలని కోవూరు నియోజకవర్గ జనసేన కేర్ టేకర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం క్రియాశీలక సభ్యులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ ఈ పదేళ్ల పార్టీ అధినేత పవన్ కళ్యాణన ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. పార్టీ కార్యకర్తలను ఆదుకునేందుకే పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ఏమైనా ప్రమాదం జరిగినా, ఇబ్బందులు కలిగినా వారికి ఐదు లక్షల రూపాయలు అందజేసి ఆ కుటుంబాన్ని తమవంతుగా ఆదుకునేందుకే తమ అధినేత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టంగా తయారు చేసేందుకు జన సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ క్రియా సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్‌బాషా, నేతలు వంశీ, పెద్ది తన్మయ్, తదితరులు ఉన్నారు.

# ఠాగూర్ సినిమాను మరిపించిన మెడికవర్ హాస్పిటల్

**తోటపల్లిగూడూరు, మే25, ప్రభాతవార్త** నెల్లూరు పట్టణ సమీపంలోని మెడికవర్ ప్రైవేటు వైద్యశాలకు తోటపల్లిగూడూరు మండలంలోని వరిగొండ గ్రామానికి చెందిన జానా వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఆరోగ్యం సరిలేక వైద్యశాలలో చికిత్స నమిత్తం వెళ్ళాడు. అయితే పరీక్షలు నిర్వహించిన అనంతరం జానా వెంకటేశ్వర్లుకు డాక్టర్లు గుండెపోటు అని నిర్ధారించారని వెంకటేశ్వర్లు బంధువులు తెలిపారు. ఈ విషయమై వార్తా ప్రతినిధి వెంకటేశ్వర్లు బంధువుల ద్వారా ఫోన్లో సమాచారం తెలుసుకునేందుకు ప్రయత్నించగా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. జానా వెంకటేశ్వర్లు ఆరోగ్యం సరిలేదని మూడు రోజుల క్రితం నెల్లూరు పట్టణ శివారులో ఉన్న మెడికవర్ ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్లు బంధువులు చెబుతున్నారు. అయితే తీసుకెళ్లిన రెండు రోజుల తర్వాత ఆయన ఆరోగ్యం దెబ్బతింటుందని ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉందని ఆయనకు హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం ఉందని ఆయనకు స్టంట్ వేయాలని అందుకు డబ్బులు కట్టాలని వైద్యులు వెంకటేశ్వర్లు బంధువులకు తెలిపారు. సరేనని వారి బంధువులు డబ్బులు ఏర్పాటు చేసి మొదట నలభై వేల రూపాయలు వైద్యశాలలో చెల్లించడం జరిగింది.ఒక స్టండ్ వేశాము మరో స్టంట్ కూడా వేయాలి అందుకు మరో రూ.40వేలు చెల్లించాలని వైద్యులు తెలిపారు. చెల్లించిన తర్వాత రెండో స్టంట్ కూడా వేసినట్లు ఆయన బంధువులు తెలిపారు. అధికాక మూడో స్టంట్ చేయాల్సి వస్తుంది అమౌంట్ కట్టండి అని వెంకటేశ్వర్లు బంధువులకు తెలపడంతో మా వద్ద డబ్బులు లేవు ఫోన్ పే చేస్తాని వైద్యులుకు తెలిపినట్లు వారి బంధువులు తెలిపారు. ఫోన్ పే తీసుకోము క్యాష్ కట్టాలని వైద్యులు తెలిపారని ఆ డబ్బులు తెచ్చేలోపే వెంకటేశ్వర్లు మృతి చెందినట్లు మేము నిర్ధారించుకుని వైద్యులను ప్రశ్నించగా వెంకటేశ్వర్లుకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ మదన్ కుమార్ రెడ్డి హాస్పిటల్ నుండి పరారైనట్లు మృతి చెందిన వెంకటేశ్వర్లు బంధువులు వార్తా ప్రతినిధికి తెలిపారు. ఇదిలా ఉంటే భర్త గురించి విషయం తెలుసుకున్న భార్య రమణమ్మ




అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను కనీసం పట్టించుకునే వైద్యులే మెడికవర్ హాస్పిటల్‌లో లేకుండా పోయారని మృతి చెందిన వెంకటేశ్వర్లు బంధువులు బోరున విలపిస్తున్నారు. ఆ వైద్యశాలలో వైద్యం చేయకపోవడంతో ఆమెను మరో ప్రైవేటు వైద్యశాలకుతరలించి చికిత్స చేయించుకున్నట్లు రమణమ్మ బంధువులు తెలిపారు. అయితే మెడికవర్ వైద్యశాలలో వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసి కూడా తమ వద్ద డబ్బులు వసూళ్లు చేశారని చనిపోయిన వ్యక్తి బ్రతికే ఉన్నాడని మమ్మల్ని నమ్మించే ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గమని ఆ వైద్యశాలలో మనిషి ప్రాణాలకు విలువేలేదని మృతుడు వెంకటేశ్వర్లు బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పిలిపించి మీకు కట్టిన డబ్బులన్నీ ఇచ్చేస్తాం శవాన్ని ఇక్కడ నుంచి తీసుకెళ్లండి అని మృతుని బంధువులకు తెలిపినట్లు బంధువులు చెబుతున్నారు. అయితే మాకు ఏమి వద్దు అని చెప్పడంతో హాస్పిటల్స్ సిబ్బంది మా పై ఆగ్రహం కూడా వ్యక్తం చేశారని మృతుని బంధువులు చెబుతున్నారు. ఏదీ ఏమైనా చనిపోయిన మనిషికి వైద్యం చేస్తున్నామని మా దగ్గర డబ్బులు వసూళ్లు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, ఇదే పరిస్థితి ఇంకెవరికి జరగకుండా చర్యలు తీసుకోవాలని మృతిని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా నీ పరిణామం విన్న తరువాత గతంలో చిరంజీవి తీసిన ఠాగూర్ సినిమా గుర్తుకు వస్తుందని ఇది చూసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.